దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన రాగం జంగయ్య యాదవ్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. నరకాసురుని చెర నుంచి లోకానికి విముక్తితో.... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అంతా దీపావళి పండుగ జరుపుకుంటాం. ఈ దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలి. ప్రతి కుటుంబం లో సుఖశాంతులు, సిరి సంపదలు వెల్లివిరియాలి. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షిస్తున్నాను. మనం వెలిగించే ప్రతి దీపం మన ఇంటికే కాకుండా సమాజానికీ వెలుగునివ్వాలి. సాటివారి జీవితాల్లో సంతోషాన్ని నింపడం కూడా పండుగలో భాగం కావాలి. మన పండుగలు ఇచ్చే సందేశాన్ని అర్థం చేసుకుని పరస్పర సహకారంతో, ఐకమత్యంతో మనమంతా ముందుకు సాగాలి అని కోరుకుంటూ అందరికీ దీపాల పండుగ సందర్భంగా శుభాకాంక్షలు.

మైనార్టీ యువతకు విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ

- **45 రోజుల కోర్సులతో విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు.**
- **నవంబర్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలి.**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు ఉ ద్యోగ అవకాశాలను సాధించాలనుకు నే మైనార్టీ యువతకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణావకాశం కల్పిస్తోంది. తెలం గాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెం టర్ , హైదరాబాద్ ఆధ్వర్యంలో జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సుల ను నిర్వహించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకు నే విద్యార్థులు, అంతర్జాతీయస్థాయి లో ఉద్యోగ అవకాశాలనుఅందిపుచ్చు కోవాలనుకునే ని రుద్యోగ యువతకు ఈ కోర్సులు ఎంతగానో దోహదపడ నున్నాయి.ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్య ర్థులు ఈ కోర్సులకు దరఖాస్తుచేసు కోవడానికి అర్హులు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఒరి జినల్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు స్కానిం గ్ నిమిత్తం తీసుకురావడంతో పాటు రెండు పాస్‌పో ర్ట్ సైజు ఫొటోలనుస మర్పించాలి. ముస్లింలు, క్రైస్తవు లు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధ మ తాలకు చెంది న అర్హులైన మైనార్టీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఎం. శ శికుమార్ కోరారు.దరఖాస్తు లకు చివరి తేదీ నవంబర్ 10, 2026.ఆసక్తిగ ల అభ్యర్థులు తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్, ఇందిరాప్రియదర్శిని డిగ్రీ క ళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్,ఇంటర్మీ డి యట్ బోర్డు వెనుక,శ్రీ బా లాజీ అనెక్స్, గోషామహల్, నాంపల్లి, హైదరాబాద్--500001 చిరునామా లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 040-2323611 2 లేదా 9059050062 నంబర్లలో అన్ని పని దినాల్లో ఉదయం 10:30 నుంచి సా యంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు.

మీ ధైర్యం.. సమయస్ఫూర్తికి అభినందనలు..

- **నూతనకల్ సర్పంచ్ తేళ్లపుట్ట శ్రీదేవి**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 7 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి: మురసు తుపాను ప్రభావంతోబేతుపల్లి చెరువు అలుగు పొంగి వరద ఉద్ధృతి పెరిగిన వేళ.. ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న కొత్తగూడెం ఎస్డీఆర్ఎఫ్, బృందానికి చెందిన నూతనకల్ గ్రామానికి చెందిన మంచాల వేణు ని గ్రామ సర్పంచ్ తేళ్లపుట్ట శ్రీదేవి పాలకవర్గం సభ్యులు వేణుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెనాలి సత్యం ,వార్డు సభ్యులు వంగూరు భూషణం ,నల్లగొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సొంతింటిలో

దీపావళి వేడుకలు జరుపుకున్న వొడితల ప్రణవ్...

- **దీపాల వెలుగులవలె ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లు పారద్రోలి వెలుగులు నింపాలి.**
- **హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లిలో ఘనంగా లిమా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలలి కార్యక్రమం**
- **దీపాలు వెలిగిస్తూ,టపాకాయలు కాలుస్తూ,మిఠాయిలు పంచి పెట్టిన ఇంచార్జి ప్రణవ్..**
- **కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నెరవేరిన పేదవారి సొంతింటి కల.**



కరీంనగర్/ హుజురాబాద్/ నవంబర్ 07/అక్షరం న్యూస్: ఇళ్లు లేని నిరుపేదలు ఆనాడు పూరి గుడిసెల్లో,కిరాయి ఇండ్లలో దీపావళి పండుగ జరుపుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతిల్లు కట్టుకోవాలనుకున్న వారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి,ఇప్పుడు సొంత ఇంటిలో దీపావళి పండుగను జరుపుకునేలా వారికి ఆర్థిక భరోసా కల్పించెలా కృషి చేశామని,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో దీపావళి జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని,సంతోషాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను జరుపుకున్నారు.అనంతరం వారికి మిఠాయిలు పంచిపెట్టి,బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 2500 ఇళ్లు పూర్తి అయ్యాయని,ధర్మరాజుపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 110 ఇల్లులు మంజూరు అయితే మెజారిటీ స్థాయిలో 60 ఇళ్ళులకు పైగా పూర్తి అయ్యాయని,మిగతావి కూడా పూర్తి అయ్యే స్టేజ్ లో ఉన్నాయని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు కేటాయించి ఆదుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,స్థానిక గ్రామ సర్పంచ్,మండల,పట్టణ అధ్యక్షుడు కిరణ్,తిరుపతి,మహిళా అధ్యక్షురాళ్ళు లావణ్య,స్వప్న,రాధ, కల్పన,స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మైనార్టీ గురుకులంలో పీజీటీ పోస్టు భర్తీకి దర ఖాస్తుల ఆహ్వానం

- **ఫిజికల్ సైన్స్ బోధక పోస్టుకు ఎం.ఎస్సీ, బి.ఎడ్. అర్హత.. నవంబర్ 11 చివరి గడువు.**
- **కళాశాల ప్రిన్సిపల్: మొహమ్మద్ షరీఫ్.**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న పీజీటీ ఫిజికల్ సై న్స్ పోస్టును భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మొ హమ్మద్ షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫి జికల్ సైన్స్ సబ్జెక్టులో ఎం.ఎస్సీ, బి.ఎడ్. విద్యార్హతలు క లిగి, బోధనా నైపుణ్యం ఉన్న అభ్యర్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి గల అ భ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు విద్యార్హత లు,అనుభవానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలనుజ తచేసిపాఠశాల పనిదినాల్లో దరఖాస్తుచేసుకోవాలనిసూ చించారు.ఈ పోస్టుకు సంబంధించి మొత్తం ఒక ఖాళీ ఉందని, దరఖాస్తులు సమర్పించడానికి నవంబర్ 11,2 0 26 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు.

అంగన్వాడీ కేంద్రంలో బాలుడి పుట్టినరోజు వేడుకలు



చిగురుమామిడి /నవంబర్ 07 అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని చింతలపల్లి అంగన్వాడి కేంద్రంలోని బాలుడి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.గ్రామానికి చెందిన ఎంబరి కల్పన-సంపత్ దంపతుల కుమారుడు ఎంబరి రియాన్స్ పుట్టినరోజు,సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సమక్షంలో బాబు రియాన్స్‌తో కేక్ కటింగ్ చేయించారు.అనంతరం కల్పన-సంపత్ దంపతులువారి స్వంత ఖర్చులతో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులందరికీ భోజన ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గాండ్ల ఇందిర,చిన్నారులు పాల్గొన్నారు.

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు



ఆంజనేయులు సాగర్ అంజయ్యనగర్ డివిజన్ ప్రజారక్షణ ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, తాజా మాజీ కా ర్పొ రే ట ర్లకు, వ్ర జా వ్ర తి ని ధ్ు లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అ బి, వ ా న ు ల క్ు, శ్రేయబిలాషులకు, దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన అంజయ్యనగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్.ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని తెలిపారు . అదేవిదంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని ఆంజనేయులు సాగర్ తెలియచేశారు.

నల్లగండ్ల డివిజన్ ప్రజలకుదీపావళి పర్వదినం శుభాకాంక్షలు

- **బిఆర్ఎస్ నాయకులు రాగం హరిశంకర్ యాదవ్**



నల్లగండ్ల డివిజన్ అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజా ప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రే య బిలా ష ులక్ు, దీపావళి పర్వదినం శు భాకాంక్షలు తెలియచేసిన బిఆర్ఎస్ నాయకులు రాగం హరిశంకర్ యాదవ్.ఈ సందర్భంగా రాగం హరిశంకర్ యాదవ్ మాట్లాడుతూ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని తెలిపారు . అదేవిదంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని రాగం హరిశంకర్ యాదవ్ తెలియచేశారు.

చెరువుల పునరుద్ధరణకు త్వరలో నిధులు

- తెగిపోయిన ఆనకట్టల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ.
- ప్రొఫెసర్ కోదండరామ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన తెలంగాణ జన సమితి ప్రతినిధి బృందం.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత ఏడాది అధిక వర్షాలు, వరదల కారణంగా తెగిపోయిన చెరువుల ఆనకట్టల పు నర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డిని శనివారం సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కన్నా పూర్, పోల్కంపేట్ చౌదరి చెరువు, లింగంపల్లి చెరువుల ఆనకట్టల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిం చాలని మంత్రిని కోరారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లా డుతూ ఎల్లారెడ్డి ప్రాంతంలో సరైన వర్షాలు లేక భూగర్భ జలమట్టం రోజురోజుకూ తగ్గిపోతోందని, దీంతో రైతుల కు సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేద న వ్యక్తం చేశారు. గత ఏడాది వరదలకు తెగిపోయిన చె రువుల ఆనకట్టలను పునర్నిర్మిస్తే వర్షపు నీటిని నిల్వ చే సుకోవడంతో పాటు భూగర్భ జలాల పెరుగుదలకు,రై తుల సాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ఈ సమస్యలపై మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి,త్వరలోనే ని ధులు మంజూరుచేసి ఆనకట్టల నిర్మాణ పనులు చేపట్టే లా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డా.నిజ్జ న రమేష్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోతెలం గాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆశప్ప, స లీం పాషా, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు, దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.ఈ సందర్భంగా మాట్లాడుతూ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని తెలిపారు . అదేవిదంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని తెలియచేశారు.

నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్)నవంబర్ 07: దీపావళి పండుగను పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని పేర్కొన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు.సమృద్ధికి సంకేతమైన లక్ష్మిదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు.జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని అన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందని వెల్లడించారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

దెగ్లూర్ పట్టణ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

- ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలి -- నగరపాలక సంస్థ అధ్యక్షురాలు విజయమాలా బాలాజీరావు టేకలే.
- స్వచ్ఛ దెగ్లూర్ నిర్మాణమే లక్ష్యం -- పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి.
- మహిళా సాధికారత, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత.

మద్నూర్ / నవంబర్ 07 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్ పట్టణ ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా నగరపాలక సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి విజయమాలా బాలాజీరావు టేకలే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో చీకటిని తొలగించి కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి బాటలో పయనించాలని ఆమె ఆకాంక్షించారు. సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ, నూతన ఆలోచనలు, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. పట్టణంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని ఆమె కోరుకున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం -- పట్టణాభివృద్ధే లక్ష్యం.

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా దెగ్లూర్ నగరపాలక సంస్థ అధ్యక్షురాలిగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని విజయమాలా బాలాజీరావు టేకలే తెలిపారు. పట్టణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సమాన అభివృద్ధి జరిగేలా ప్రత్యేక



ప్రణాళికతో పనులు చేపడుతున్నామని వెల్లడించారు.ప్రజల నుంచి వచ్చే సమస్యలు, సూచనలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, నగరపాలక సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్వచ్ఛ దెగ్లూర్ నిర్మాణంలో కీలక అడుగులు.

పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని దెగ్లూర్ పట్టణాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, చెత్త నిర్వహణ ను మెరుగుపరచడం, మురుగునీటి కాలువల పరిశుభ్రత, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.మురికి కాలువల పరిశుభ్రత: వార్డుల్లోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తాగునీరు, రహదారులు: పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.పరిశుభ్ర వాతావరణం: పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ పట్టణంలో చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.

మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత.

మహిళల అభివృద్ధి, సాధికారతకు తాము ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని విజయమాలా బాలాజీరావు టేకలే పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.

మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పించడం, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం, పట్టణ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం తమ లక్ష్యమని తెలిపారు.

పట్టణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం.

దెగ్లూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ సూచించిన విధంగా పారవేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పట్టణ అభివృద్ధికి ప్రజల నుంచి వచ్చే విలువైన సూచనలను స్వీకరిస్తూ, అందరి సహకారంతో దెగ్లూర్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

విజయమాలా బాలాజీరావు టేకలే సందేశం.

"దీపావళి పండుగ మన అందరి జీవితాల్లో ప్రకాశవంతమైన వెలుగులు నింపాలి. దెగ్లూర్ పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. పట్టణాభివృద్ధికి, పారిశుధ్య నిర్వహణకు, సంతోషకరమైన వాతావరణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని ఆమె సందేశం ఇచ్చారు.చివరగా దెగ్లూర్ పట్టణ ప్రజలందరికీ మరోసారి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని, దెగ్లూర్ పట్టణం అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలని నగరపాలక సంస్థ అధ్యక్షురాలు విజయమాలా బాలాజీరావు టేకలే ఆకాంక్షించారు.

ముల్కనూరులో ఘనంగా సదర్ ఉత్సవాలు

- సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్..
- పశుసంపదకు పూజలు..యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్..
- మంత్రి పొన్నం ప్రభాకర్..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/నవంబర్ 07/అక్షరం న్యూస్:-

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో యాదవ సోదరుల ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై యాదవ సోదరులకు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు గ్రామీణ జీవన విధానానికి అద్దం పడతాయని పేర్కొన్నారు. 'జై యాదవ్.. జై మాధవ్' నినాదంతో యాదవ సోదరులు ఐక్యంగా ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద అంజన్‌కుమార్ యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని గుర్తుచేశారు. ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పలువురు నాయకులు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.వ్యవసాయ రంగంతో పాటు పాడిపంటలు పశు సంపద కూడా సమానంగా అభివృద్ధి చెందాలన్నదే సదర్ పండుగ ముఖ్య ఉద్దేశమని మంత్రి వివరించారు. పశు సంపదను పూజించి, దున్నపోతులను అందంగా అలంకరించి గౌరవించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమన్నారు. మనుషులను ఏ విధంగా గౌరవిస్తామో పశుసంపదను కూడా అదే విధంగా గౌరవించుకోవడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు మన ఆచార వ్యవహారాలను గ్రామీణ సంస్కృతిని భావితరాలకు అందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్‌రెడ్డి, బొజ్జపురి అశోక్, ముఖర్జీ, యాదవ సంఘం చైర్మన్ జక్కుల మల్లికార్జున్, ఆదరి రవి, కొలుగూరి రాజు, గద్ద కుమారస్వామి, చిదురల స్వరూప, సుదర్శన్‌రెడ్డి, గజ్జల రమేష్, మండల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో జుక్కల్ ప్రాంతానికి అరుదైన గుర్తింపు

- హంగర్గ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆనందరావుకు జాతీయ పురస్కారం
- వైద్య వృత్తితో పాటు పదేళ్లుగా సామాజిక సేవలో విశేష కృషి.. నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

మద్నూర్ / నవంబర్ 07 (అక్షరం న్యూస్- కామారెడ్డి):

జుక్కల్ నియోజకవర్గంలోని హంగర్గ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆనందరావుకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడంతో పాటు, గత పదేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా కృషి చేస్తున్న ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ సర్వీస్ సోషలిస్ట్ నేషనల్ అవార్డు లభించింది.ప్రస్తుతం సూర్యాపేటలో వైద్య వృత్తిని కొనసాగిస్తున్న డాక్టర్ ఆనందరావు, వైద్యం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, సేవాభావంతో సమాజానికి అందించే గొప్ప బాధ్యత అని తన సేవల ద్వారా చాటుతున్నారు. వైద్య సేవలతో పాటు సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.గత పదేళ్లుగా ఆయన అందిస్తున్న నిరంతర సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వ/జాతీయ సంస్థల ఆధ్వర్యంలోని బహుజన సాహిత్య అకాడమీ (దీూూ) జాతీయ కార్యాలయం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ నెల 15వ తేదీన న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.



జుక్కల్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన హంగర్గ నుంచి ఎదిగి, సూర్యాపేటలో వైద్య వృత్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఒక గ్రామానికి చెందిన వ్యక్తి తన ప్రతిభ, సేవాభావంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం హంగర్గ గ్రామంతో పాటు జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణంగా నిలుస్తోంది.వైద్య సేవలను సమాజ సేవతో మేళవిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ ఆనందరావుకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో కూడా ప్రజలకు తన సేవలను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి నియోజకవర్గం: కొండాపూర్ డివిజన్‌కు చెందిన నిరోషా కాశీనాథ్ కి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 1,72,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయించడంలో పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా విశేష కృషి చేశారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు కృతజ్ఞతలు.

రఘునందన్ యాదవ్ ను అభినందించినమల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



ఖమ్మం/ వైరా నవంబర్ 7(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర యాదవ ఫెడరేషన్ చైర్మన్ రఘునందన్ యాదవ్ ను హైదరాబాదులోని వారి స్వగృహంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ సభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు తెలంగాణ రాష్ట్రయాదవ్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన రఘునందన్ యాదవ్ ను అభినందించి, పుష్పగుచ్ఛ మందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు గౌరవంగా కులవృత్తి పరంగా గతంలో ఎన్నడూ లేని విధంగా యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసిన ఘనతరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కిందని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. యాదవుల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు సంవత్సరములు గడించినప్పటికీ ఎలాంటి పథకాలు ప్రకటించకపోవడం, జనాభాపరంగా చట్టసభలలో యాదవ ప్రజా ప్రతినిధులు లేకపోవడం దురదృష్టకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి యాదవులు కీలకపాత్ర వహించారని, ఎన్నికలలో చేసిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని, కోకాపేటలోని యాదవ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని, యాదవ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ, జిల్లాస్థాయిలో డిసిసిబి చైర్మన్, జడ్పీ చైర్మన్ లు గా యాదవులకు అవకాశం ఇవ్వాలని మల్లి బాబు యాదవ్ కోరారు. యాదవుల కొరకు ప్రత్యేక పథకాలను చేపట్టాలని, ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, దీనిపై వారు వెంటనే స్పందించి యాదవులు మా పార్టీకి ఆయువు పట్టులాంటి వారని , కొద్దికాలంలో యాదవ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రకటించనున్నట్లుగా హామీ ఇచ్చారని రఘునందన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ డైరెక్టర్ మల్లికార్జున్ తుప్పాతి రవి పోట్లపల్లి సాయికృష్ణ , ఉరబిండి వెంకన్న , డేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు..

మంత్రి పొంగులేటి పర్యటన..

- పాలేరు నియోజకవర్గంలో మూడు మండలాల్లో షెడ్యూల్ ..
- మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాల్లో పాల్గొననున్న శీనన్న .

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7 (అక్షరం న్యూస్)



ఖమ్మం: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ వెలుగులు నింపేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేపు (ఆదివారం) పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాల్లో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకోనున్నారు.పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌లో, 9:30 గంటలకు నేలకొండపల్లి మండలం కోరట్లగూడెంలో, 10:30 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో జరిగేకార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు. మూడు మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మమేకమై వారి ఇళ్లలో దీపావళి సంబరాలను పంచుకోనున్నారు.ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

దెగ్లూర్--బిలోలి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

- ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సంతోషాల వెలుగులు నిండాలి -- మాజీ దెగ్లూర్ నగర అధ్యక్షుడు మొగలాజీ షేర్షట్‌వార్.

మద్నూర్ / నవంబర్ 07 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్--బిలోలి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పర్వదినం సందర్భంగా మాజీ దెగ్లూర్ నగర అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు మొగలాజీ షేర్షట్‌వార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వెలుగుల పండుగ దీపావళి ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐకమత్యంతో దీపావళి పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.దీపావళి అనేది కేవలం దీపాలను వెలిగించే పండుగ మాత్రమే కాదని, మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, మానవత్వం, సోదరభావం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని ఆయన పేర్కొన్నారు. దీపాలు చీకటిని తొలగించి వెలుగులు నింపినట్లుగా ప్రజల జీవితాల్లోని కష్టాలు, బాధలు, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి ప్రతి ఇంటా సంతోషాల వెలుగులు విరజిమ్మాలని కోరారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

దెగ్లూర్ పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ద్వారా నిరంతరం ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని మొగలాజీ షేర్షట్‌వార్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.దెగ్లూర్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. పట్టణంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు, కార్మికులు, వ్యాపారులు, రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలని కోరారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని మొగలాజీ షేర్షట్‌వార్ పేర్కొన్నారు. నేటి యువతే రేపటి సమాజానికి మార్గదర్శకులని, యువకులు విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యంగా యువత మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు.

ప్రతి యువకుడు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్యవంతమైన, బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగ జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన పద్ధతుల్లో దీపావళిని నిర్వహించుకోవాలని కోరారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వృద్ధులు, వితంతువులు, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఇతరుల జీవితాల్లో సంతోషాన్ని పంచుకోవడమే పండుగ యొక్క నిజమైన అర్థమని పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో దెగ్లూర్ పట్టణం ముందుకు సాగాలి.

దెగ్లూర్ పట్టణం శాంతి, సామరస్యం, సోదరభావానికి ఆదర్శంగా నిలవాలని మొగలాజీ షేర్షట్‌వార్ ఆకాంక్షించారు. పట్టణంలోని వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులకు మంచి పంట దిగుబడులు రావాలని, కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగాలని, విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత విజయాలు సాధించాలని కోరారు.

ప్రజల మధ్య పరస్పర ఐక్యత, గౌరవం, స్నేహభావం మరింత బలపడాలని, ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధిలో తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

దెగ్లూర్ పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.చివరగా మాజీ దెగ్లూర్ నగర అధ్యక్షుడు మొగలాజీ షేర్షట్‌వార్ దెగ్లూర్--బిలోలి నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ వెలుగుల పర్వదినం ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ సంస్మరణ సభకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు . హాజరు!

ఓదెల/ నవంబర్ 07(అక్షరం న్యూస్)



ఈనెల 9న ఘనంగా సంస్మరణ సభ.. సీపీఐ రాష్ట్ర నాయకులు, పలువురు ప్రముఖుల రాకఓదెల: ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు, కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన జ్ఞాపకార్థం ఈనెల 9వ తేదీన ఘనంగా సంస్మరణ సభ నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సంస్మరణ సభకు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయనతో పాటు సీపీఐ రాష్ట్ర స్థాయి నాయకులు, వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తాళ్లపల్లి రమేష్ సీపీఐలో సీనియర్ నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను, పార్టీ కోసం అందించిన కృషిని స్మరించుకుంటూ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కనగర్తి గ్రామంతో పాటు ఓదెల మండలంలోని వివిధ గ్రామాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ పీకేకు కీలక బాధ్యతలు

- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియామకం.నియామకపత్రం అందజేసిన మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శిగాఅ న్నాసాగర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు నరేష్ పీకే నియమితులయ్యారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా పార్టీ కార్యాలయంలో ఆయనకునియామక పత్రాన్నిఅం దజేశారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకివస్తుందని ఆయన వెల్లడించారు.పార్టీ అభివృద్ధి కోసం,ఎమ్మెల్యేనా యకత్వంలో నరేష్ పీకే చేస్తున్న కృషిని గుర్తించి,ఈబా ధ్యతలు అప్పగించినట్లు కురుమ సాయిబాబా తెలిపా రు. పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో పనిచే స్తూ, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా నరేష్ పీకే మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, మండల అధ్యక్షు డు కురుమ సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు. పా ర్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,పార్టీ సిద్ధాం తాలకు అనుగుణంగా తనకు అప్పగించిన బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ కా ర్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, ప ట్టణ అధ్యక్షుడు తలారి సతీష్,కౌన్సిలర్లు దశరథం, అ ట్కూరి చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్లసాయిబా బా, యువజన అధ్యక్షుడు సంతోష్ నాయక్, నాయకు లు దుంపల శంకర్, శివానంద్, జంగ శంకర్, యువ నా యకులు శ్రీనివాస్, కూచులకంటి శంకర్, రవి తదితరు లు పాల్గొన్నారు.

వైరా గెజిటెడ్ హెచ్ఎంల సంఘానికి కొత్త సారథులు..

- అధ్యక్షుడిగా చావా శ్రీనివాసరావు..
- ప్రధాన కార్యదర్శిగా విజయబాబు

ఖమ్మం/వైరా నవంబర్ 7(అక్షరం న్యూస్)

వైరా మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘానికి నూతన నాయకత్వం కొలువుదీరింది.రాబోయే రెండేళ్ల కాలానికి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చావా శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం వైరా మండల విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.సమావేశానికి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఆర్. వీరస్వామి, ప్రధాన కార్యదర్శి డి. పుల్లయ్యతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారంలో సంఘం పాత్ర, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై జిల్లా అధ్యక్షుడు ప్రసంగించారు.అనంతరం గన్నవరం ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ చావా శ్రీనివాసరావును మండల సంఘం అధ్యక్షుడిగా, గొల్లపూడి ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి విజయబాబును ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రెబ్బవరం, కేజీ సిరిపురం ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఐ. సూర్యకుమారి,పి. శివనారాయణ,కే.మార్క్, కే.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు..



ఖమ్మం/ టౌన్ నవంబర్ 7 (అక్షరం న్యూస్)

ఖమ్మంలోని మామిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరై పండుగ శోభను తీసుకొచ్చారు. ఉపాధ్యాయులు దీపావళి పండుగ విశిష్టతను, దీపాల పండుగ వెనుక ఉన్న సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటామని తెలియజేశారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాలని, టపాసులకు దూరంగా ఉంటూ సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ ప్రిన్సిపాల్ నీరజ, ప్రైమరీ కోఆర్డినేటర్ ఉష, ప్రైమరీ ఇంచార్జ్ కళ్యాణి ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కొత్త జగన్నాథ రావు భూరి విరాళం..



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 7(అక్షరం న్యూస్)

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించాలనే విశాల దృక్పథంతో ఉన్నత ఆశయం గల మహోన్నత దాత కొత్త జగన్నాధ రావు .వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వనమా సీతారామారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ పూర్వ గౌరవ అధ్యక్షులు వైరా వాస్తవ్యులు రిటైర్డ్ విడిఓ కొత్త జగన్నాధ రావు పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఒక లక్ష రూపాయలు నగదు విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ లక్ష రూపాయలను పాఠశాల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఇద్దరు విద్యార్థులకు ప్రథమ ద్వితీయ నగదు బహుమతిగా ఇవ్వాల్సిందిగా దాత కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావు మాట్లాడుతూ కొత్త జగన్నాధ రావు ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని... ఇదే పాఠశాలలో చదువుకునేపేద విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ఆదర్శనీయమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామారావు, సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు బూరి విరాళం అందించిన కొత్త జగన్నాధ రావు గారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్పులు సాధించడానికి పాఠశాల సిబ్బంది కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ గారు ముఖ్య సలహాదారులు టివి కృష్ణయ్య సూరి ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైరా ఎస్‌హెచ్‌ఓగా పి. ప్రవీణ్ కుమార్..

- **వీఆర్‌కు పి. రామారావు బదిలీ!**

ఖమ్మం/వైరా నవంబర్ 7 (అక్షరం న్యూస్)

వైరా పోలీస్ స్టేషన్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ పి. రామారావును వీఆర్ ఖమ్మంకు బదిలీ చేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో పి. ప్రవీణ్ కుమార్‌ను వైరా పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా నియమించారు.మహబూబాబాద్ జిల్లా సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న పి. ప్రవీణ్ కుమార్‌కు వైరా పోలీస్ స్టేషన్ బాధ్యతలు అప్పగించారు. పరిపాలనా కారణాలతో చేపట్టిన ఈ బదిలీల్లో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.ఈ మేరకు శనివారం ఖమ్మం పోలీస్ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు.వైరా పోలీస్ స్టేషన్ బాధ్యతలు చేపట్టనున్న పి. ప్రవీణ్ కుమార్ రాకతో పోలీస్ శాఖలో కొత్త అధికారిక మార్పు చోటుచేసుకోనుంది. బదిలీ ఉత్తర్వుల మేరకు సంబంధిత అధికారులు వెంటనే విధుల నుంచి రిలీవ్ చేసి, కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మండల సర్వసభ్య సమావేశం

- పలు సమస్యలపై వాడివేడిగా చర్చ విబిజీ రాంజీ నిధులు 4 కోట్ల తో గ్రామాల అభివృద్ధి ఎంపీడీవో



ఓదెల/ నవంబర్ 07(అక్షరం న్యూస్)

ఓదెల: ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో 45 రోజుల మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అనిల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వాడివేడిగా చర్చ జరిగింది.

ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని సభ్యులు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధికి అధికారులు, సమన్వయంతో పనిచేయాలని సూచించారు అంతేకాకుండా గ్రామాలలో వి బి జి రామ్ జి లు 4 కోట్లతో గ్రామాలలో అనేక సంక్షేమ భవనాలు గ్రామపంచాయతీ భవనాలు మహిళా సంఘాల భవనాలు అంగన్వాడి భవనాలు పాఠశాలల చుట్టూ పడారి గోడలు నిర్మించేందుకు వినియోగించుకోవాలని ఎక్కడైతే అవసరమో దాని గుర్తించి నిర్మించుకోవాలని సూచించారు

ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మల్లేష్ ఎంపీడీవో అనిల్ రెడ్డి తహసిల్దార్ మహమ్మద్ షఫీ తోపాటు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుభవానికి గౌరవం... బాధ్యతకు పట్టం..

- **వైరా ప్రెస్ క్లబ్‌లో కొత్త కార్యవర్గం..**
- **అధ్యక్షుడు గా దేవబత్తిని సీతారాములు**
- **ఏకగ్రీవ ఎన్నిక**



ఖమ్మం/వైరా నవంబర్ 7(అక్షరం న్యూస్)

వైరా ప్రెస్ క్లబ్‌లో నూతన కార్యవర్గం కొలువుదీరింది. అనుభవజ్ఞులకు గౌరవం కల్పిస్తూ, బాధ్యతాయుతమైన నాయకత్వానికి పట్టం కడుతూ జర్నలిస్టులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.

ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా ఏడునూతల బుచ్చి రామారావు, ఓర్సు శ్రీనివాసరావు, సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా దేవబత్తిని సీతారాములు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా వాకదాని శ్రీకాంత్, కోశాధికారిగా షేక్ షాకీర్, సహాయ కార్యదర్శులుగా మామిళ్లపల్లి విజయ్, తుప్పతి రవికుమార్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా వేము విజయ్, నారపోగు ప్రసాద్, కేసా నాగరాజు, ఇస్నపల్లి కృష్ణ, కే. నాగభూషణం, మోదుగు వినోద్, మొద్దు రమేష్, పంతంగి నరేష్, గొడ్ల నరసింహారావు, నెమలికొండ గోవిందాచారి, సత్తెనపల్లి నరసింహారావు, గొండేల రవికుమార్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐకమత్యమే ప్రధాన లక్ష్యంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులుగా తమ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికతో వైరా ప్రెస్ క్లబ్‌లో నూతనోత్సాహం నెలకొంది.

నూతన ఎస్సైకి స్వాగతం..

- **బదిలీపై వెళ్తున్న ఎస్సైకి ఘన సన్మానం..**




ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 7 (అక్షరం న్యూస్)

వైరా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన(ప్రవీణ్ కుమార్, బదిలీపై వెళ్తున్న ఎస్సై పుష్పాల రామారావులను వైరా మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు శనివారం వైరా పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న పుష్పాల రామారావును శాలువాతో సత్కరించి, ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళలకు సకా లంలో రక్తదానం.. ప్రాణదాతలుగా నిలిచిన యువకులు

- రక్తదానంతో ఇతరుల ప్రాణాలు కాపాడటమే కాకుం డా ఆరోగ్యంపై కూడా అవగాహన అవసరం.
- ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా రక్తాన్ని అందించేం దుకు సిద్ధం: డాక్టర్



బాలు.

కామారెడ్డి: ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వేర్వేరు ప్రైవేట్ వైద్యశాల ల్లో చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలకు అత్యవస రంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఇద్దరు యు వకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చే శారు. సింగరాయపల్లి గ్రామానికి చెందినఅధికంఅజయ్ గౌడ్, మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన బత్తిని రమే ష్ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి ఆపదలోఉన్న వారికి అండగా నిలిచారని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మ న్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తె లిపారు.ఆపరేషన్ నిమిత్తం నీలిమ (28), రక్తహీనతతో బాధపడుతున్న అల్లే యశ్విత (26)లకు అత్యవసరం గా రక్తం అవసరం కావడంతో ఈ ఇద్దరు యువకులు స కాలంలో స్పందించి రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ యువత రక్త దానంపై ఉన్న అపోహలను విడనాడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్లఇ తరుల ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం లభిస్తుందని ,రక్తదానంపై ఉన్న అపోహలను శాస్త్రీయ అవగాహనతో తొలగించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితులు, వైద్యుల సూచనలకు అనుగుణంగా అర్హులైన వారు క్ర మం తప్పకుండా రక్తదానం చేయాలని అన్నారు.నిస్వా ర్థంగా రక్తదానం చేసిన అధికం అజయ్ గౌడ్, బత్తిని ర మేష్‌లకు డాక్టర్ బాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా ర క్తాన్ని అందించేందుకు ఐవీఎఫ్ సేవాదళ్ సిద్ధంగా ఉం టుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్ తో పాటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

6వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలపర్వాటు పనులను పరిశీలించిన... మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 7 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రజల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనుల పురోగతిని, వాటి నాణ్యతను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వార్డులోని ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయాలు, ఇబ్బందులు కలగకుండా వసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని, వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపామురళీకృష్ణ ,గుడిపాటి కల్పన, మోతుకూరి సుశీల, 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, నాగబత్తుని భాస్కర్, పెద్దప్రోలు లక్ష్మయ్య, వాసిరెడ్డి రమేష్, ఉంద్రు శ్యాంబాబు, వేముల రత్నాకర్, విద్యుత్ ఏఈ ఆర్. నాగేశ్వరరావు, విద్యుత్ లైన్‌మెన్ జార్జ్ తదితరులు పాల్గొన్నారు.ం



ఓదెల మండలంలో జిల్లా పాలనాధికారి ఆకస్మిక పర్యటన

- **గ్రామాల్లో వీ బి జీ రామ్ జీ పనుల పరిశీలన.. కూలీలతో ముఖాముఖి**
- **ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఓదెల/ నవంబర్ 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేసి హరిపురం గోపరిపల్లె గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు వి బి జి రామ్ జి పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని కూలీలను పెంచాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్ మండలంలో జిల్లా పాలనాధికారి కోయ శ్రీహరి హర్ష ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గోపరపల్లి గ్రామంలో జరుగుతున్న వీ బిజీ రామ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతి, అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హరిపురం గ్రామాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి వీబిజీ రామ్ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో నేరుగా మాట్లాడారు. కూలీలకు పనులు సక్రమంగా అందుతున్నాయా? పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారా? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాలపై కూలీల నుంచి వివరాలు సేకరించారు.అదేవిధంగా ఓదెల మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, అధికారుల పనితీరును పరిశీలించారు. వివిధ శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు అనంతరం మాట్లాడుతూ వి బి జి రామ్ జి పథకం ద్వారా గ్రామాలలో చేపట్టే పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యంగా గ్రామాలలో ఉన్న సాగునుటి కాలంలో పూర్తిగా చేయాలని అన్నారు ఏం కూర లేదు గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు మహిళా సంఘాల భవనాలు మరియు పాఠశాల చుట్టూ పడారి గోడలు అవసరం ఉన్న అక్కడ గుర్తించి వివిజి రాంజీ పథకం ద్వారా నిర్మాణం చేపట్టాలని అన్నారు భవన నిర్మాణాలకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకుని పనుల పురోగతిని నిరంతరం



పర్యవేక్షించాలని సూచించారు ఉపాధి హామీ పనులకు ప్రతిరోజు హాజరయ్యే కూలీల సంఖ్య మరింత పెంచాలని గ్రామాల్లో కూలీలు అందుబాటులో ఉన్న పనుల గురించి విస్తృతంగా అవగాహన కల్పించి ఎక్కువ మంది కూలీలు పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఉపాధి హామీ పనుల నిర్వహణలో కూలీల హాజరు మాస్టర్ రోల్స్ నమోదు పనుల కొలతలు నిధుల వినియోగం లో పారదర్శకత పాటించాలని తెలిపారు చేపట్టిన ప్రతి పని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న వితరణ కార్యక్రమం



సూర్యాపేట/నేరేడుచర్ల/ నవంబర్ 7 అక్షరం న్యూస్

నేరేడుచర్ల శ్రీ హరిహర పుత్రుడుఅయ్యప్ప స్వామి దేవాలయం నందుఅన్న ప్రసాద వితరణ గుంజ సురేష్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది అలాగే శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయ శాశ్వత చైర్మన్ కొణతం కృష్ణా రెడ్డి కి సన్మానం చేశారు .ఈ కార్యక్రమాలు స్వాములు గురు స్వాములు ఐల శీను గురుస్వామి చిట్యాల శ్రీను గురుస్వామి పాల శ్రీను గురు స్వామి మచ్చ శీను చెల్లపల్లి వెంకన్న సతీష్ కోల రాము రామలక్ష్మణులు కొండా రాము రాములు రాజేష్ సురేష్ నవీన్ తదితరులు ఉన్నారు

24 గంటల్లోనే దొంగతనం కేసు ఛేదింపు.. రూ.95,500 నగదు స్వాధీనం

- **ఇంటికి తాళం వేసి వెళ్లిన కుటుంబం.. తిరిగొచ్చేసరికి చోరీ**
- **పాత నేరస్థుడిని అరెస్ట్ చేసిన ఎన్టీపీసీ పోలీసులు**



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యానికి వెళ్లిన సమయంలో చోరీకి పాల్పడిన నిందితుడిని ఎన్టీపీసీ పోలీసులు కేవలం 24 గంటల్లోనే అరెస్ట్ చేసి, దొంగిలించిన నగదును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్‌కు చెందిన రఫీక్ ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి నవంబర్ 5న కరీంనగర్‌లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. మరుసటి రోజు రాత్రి తిరిగి ఇంటికి చేరుకోగా, ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో భద్రపరిచిన రూ.95,500 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రామగుండం సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకట్, కానిస్టేబుళ్లు తొడేటి అంజి, తీట్ల శ్రీనుతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చోరీ జరిగిన తీరుపై విచారణ చేపట్టారు. పోలీసుల చాకచక్యమైన దర్యాప్తులో పాత నేరస్థుడైన ఐత వెంకటేష్ (26)ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన రూ. 95,500 నగదును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీ సొత్తును పూర్తిగా రికవరీ చేయడంతో దర్యాప్తు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు నిత్యావసర సరకులు పంపిణీ చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) నవంబరు 07: రేషన్ షాపుల ద్వారా పేదలందరికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార . మండల కేంద్రంలో శనివారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు సంకె రాం నగేష్ అధ్యక్షత వహించగా, రమేష్ హాజరై మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో నెలకొన్న కరువు నేపథ్యంలో వీబీజీ రామ్ చట్టం ప్రకారం ప్రతి కూలికి సంవత్సరంలో 200 పని దినాలు కల్పిస్తూ రోజువారి వేతనం రూ.800 ఇవ్వాలని, జాబు కార్డులు లేని పేదలందరికి జాబు కార్డులు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం మహేం దర్. పోతకనూరి ఉపేందర్. కడారి ఐలయ్య, శాగ యాదగిరి, వెంకటయ్య, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

- **విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ ఎన్. దిలీప్ రావు**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 07/అక్షరం న్యూస్:

యునైటెడ్ నేషనల్ ఓటర్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం న్యూ మిలీనియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 'ట్రూత్ అబౌట్ డ్రగ్స్' పేరుతో చేపట్టి విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఎన్. దిలీప్ రావు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులోనే మాదకద్రవ్యాల అలవాటుకు గురైతే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా ఈ వయసు నుంచే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత, స్థానిక ఎస్ఐ ఎన్. రవి, న్యూ మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, తెలంగాణ అధికార ప్రతినిధి కొంగంటి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మీసాల విజయ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, జమ్మికుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి రవీందర్, పార్లపల్లి వెంకటేశ్వర్లు, సామల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరంన్యూస్) నవంబరు 07: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిహెచ్సీలోని రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పని తీరుతో పాటు మాత శిశు సంరక్షణ కార్యక్రమాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, జయపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పిహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు విద్యార్థులు ఉద్యమించాలి

- **సమసమాజ స్థాపన కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి**
- **పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్**



కరీంనగర్/జమ్మికుంట/, నవంబర్ 07/ అక్షరం న్యూస్:

శాస్త్రీయ విద్యా విధానం, సమసమాజ స్థాపన, విద్యార్థుల హక్కుల సాధన కోసం పోరాడి అమరులైన విప్లవ విద్యార్థుల ఆశయాలను కొనసాగించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాణా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం, సమసమాజ స్థాపన కోసం అమరవీరులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ప్రస్తుతం అమలవుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపించే విధానాలను ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కొనేటి ప్రశాంత్, డివిజన్ ఉపాధ్యక్షుడు పొడిశెట్టి అశోక్, నాయకులు రాజేష్, శ్రావణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

జెండా చౌరస్తాలో 150 అడుగుల జాతీయ జెండా



- **కమాన్ చౌరస్తాలో నూతన అర్చ్ నిర్మించేందుకు ఏర్పాట్లు**
- **పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి టౌన్ నవంబర్ 07 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజలు, వ్యాపారులు, వాణిజ్య సంఘాల ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కమాన్ చౌరస్తా వద్ద ఉన్న ఇరుకైన పాత అర్చ్‌ను తొలగించి, నూతన అర్చ్ నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా జెండా చౌరస్తాలో దేశభక్తిని చాటిచెప్పడంతో పాటు పట్టణ సుందరీకరణకు దోహదపడేలా 150 అడుగుల ఎత్తైన జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారి మధ్యలో ఉన్న రాళ్లచెట్టును తొలగించే అంశంపై వ్యాపారులు, స్థానిక ప్రముఖులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వ్యాపార, వాణిజ్య, వర్తక సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుల గొంతుకగా పనిచేస్తా

- తెలంగాణ రక్షణ సేన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్
- ఉస్తేం శ్రీనివాస్ నియామకంపై సర్వత్రా హర్షం ఘన సన్మానం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ రక్షణ సేన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉస్తేం శ్రీనివాస్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయం నుంచి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు వెనుకబడిన వర్గాల హక్కులు,సమస్యల పరిష్కారానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా అధిష్ఠానం సూచించింది.జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉస్తేం శ్రీనివాస్ నియామకం పట్ల ప్రగతి మృత్యు కార్మిక సేవ సమితినాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రగతి మృత్యు కార్మిక సేవ సమితి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉస్తేం శ్రీనివాస్ ను శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాసేవ, జాతి అభ్యున్నతే ధ్యేయంగా ఉస్తేం శ్రీనివాస్ పనిచేస్తున్నానని గుర్తుచేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముదిరాజ్ జాతి బిడ్డల సమస్యల పరిష్కారం కోసం, మత్స్య కార్మిక సహకార సంఘాల హక్కుల కోసం నిరంతరం అండగా నిలబడడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, ఇందుకు సహకరించిన పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటికి, రాష్ట్ర నాయకత్వానికి ఉస్తేం శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.బడుగు, బలహీన వర్గాల గొంతుకై పనిచేస్తూ,సంస్థ సిద్ధాంతాలను ప్రతి పల్లెకూ తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పెద్దమ్మ తల్లి ఆశయాల వారసులుగా ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం నాయకులంతా నిబద్ధతతో, విప్లవాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రగతి మృత్యు కార్మిక సేవ సమితి ముదిరాజ్ క్రమశిక్షణ పార్టీ చైర్మన్ కారుపాకాల రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు కలవేన రవి, ముదిరాజ్ జిల్లా నాయకుడు కలవేన శీనివాస్, మీడియా ఇంచార్జి కలవేన రాము, ముత్తారం మండలం అధ్యక్షులు ఎర్రం లక్ష్మయ్య, ఈర్ల సదయ్య,సబ్బు తిరుపతి, కారుపాకాల రాజేందర్, జునువాలా శ్రీనివాస్, శంకరి తోపాటు ముదిరాజ్ సంఘ ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెస్టులకు షమీ గుడ్‌బై!

న్యూఢిల్లీ, నవంబరు 7 భారత స్టార్ పేసర్ మహమ్మద్ షమీ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా వీడియో ద్వారా వెల్లడించాడు. తెల్ల దుస్తులకు వీడ్కోలు చెబుతున్నానని, అయితే టెస్టు క్రికెట్‌తో ముడిపడిన జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేనని పేర్కొన్నాడు. భారత జట్టు జెర్సీని తొలిసారి ధరించినప్పుడు దేశం కోసం ఏదైనా సాధించాలనే తపన తనలో ఉండేదని గుర్తుచేసుకున్నాడు.టెస్టు ప్రయాణంలో ప్రతి వికెట్, ప్రతి పోరాటం, గాయం నుంచి కోలుకుని తిరిగి మైదానంలోకి వచ్చిన సందర్భం తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని షమీ తెలిపాడు. టెస్టు క్రికెట్ తనకు కేవలం ఒక ఆట ఫార్మాట్ మాత్రమే కాదని, జీవితంలో మరిచిపోలేని అద్భుతమైన ఘట్టమని పేర్కొన్నాడు. ఎంతో భారమైన మనసుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. తన ప్రయాణంలో అండగా నిలిచిన సహచర ఆటగాళ్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు.

36 ఏళ్ల షమీ తన టెస్టు కెరీర్‌లో 64 మ్యాచ్‌లు ఆడి 229 వికెట్లు పడగొట్టాడు. గత కొంతకాలంగా గాయాల కారణంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత భారత జట్టులో కనిపించలేదు. బెంగాల్ తరఫున దేశవాళీ క్రికెట్‌లో ఆడుతూ తన ప్రదర్శనతో ఆకట్టుకున్నప్పటికీ, జాతీయ జట్టు నుంచి మళ్లీ పిలుపు రాలేదు. ఈ నేపథ్యంలో టెస్టు ఫార్మాట్‌కు స్వస్తి పలకాలని నిర్ణయించుకున్నాడు.

వన్డేలు, టీ20ల్లో కొనసాగింపు

టెస్టు క్రికెట్‌కు మాత్రమే వీడ్కోలు పలుకుతున్న షమీ.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కొనసాగనున్నట్లు స్పష్టం చేశాడు. భారత జట్టు తరఫున ఆడినందుకు తనకు ఎప్పటికీ గర్వంగా ఉంటుందని తెలిపాడు. టెస్టు క్రికెట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన అనుభవాలు, మైదానంలో ఎదుర్కొన్న సవాళ్లు తన జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నాడు.

పాంటింగ్ రికార్డు బద్దలు కొట్టిన కోహ్లీ!

వెల్లింగ్టన్, నవంబరు 7 భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ, పాంటింగ్ ఇద్దరూ న్యూజిలాండ్‌పై చెరో 1,971 పరుగులతో సమంగా ఉన్నారు. 135 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన కోహ్లీ.. తాను ఎదుర్కొన్న రెండో బంతికే బౌండరీ బాది పాంటింగ్‌ను వెనక్కి నెట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద జాకబ్ డఫ్ఫీ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే రికార్డు మాత్రం అతడి సొంతమైంది. ప్రస్తుతం కివీస్‌పై కోహ్లీ పరుగుల సంఖ్య 1,978కి చేరింది. రికీ పాంటింగ్ న్యూజిలాండ్‌పై 51 మ్యాచ్‌ల్లో 50 ఇన్నింగ్స్‌లు ఆడి 1,971 పరుగులు చేశాడు. ఇందులో ఆరు శతకాలు, 12 అర్ధశతకాలు ఉన్నాయి. కోహ్లీ మాత్రం కేవలం 38 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ రికార్డును అధిగమించడం విశేషం. ఈ సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో న్యూజిలాండ్‌పై వన్డేల్లో 2,000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచే అవకాశం అతడికి ఉంది. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ 1,978 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. పాంటింగ్ 1,971 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 1,750 పరుగులతో మూడో స్థానంలో ఉండగా, కుమార్ సంగక్కర 1,568, సనత్ జయసూర్య 1,519 పరుగులతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.ఇదే సిరీస్‌లోని తొలి వన్డేలోనూ కోహ్లీ మరో ఘనత సాధించాడు. వన్డేల్లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13 వేల పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ఇలా వరుస మ్యాచ్‌ల్లో రికార్డులు సాధిస్తూ తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నాడు.

పోరాటమే పునాది.. పట్టుదలే ప్రస్థానం..




ప్రజా నాయకత్వమే లక్ష్యం!

సామాన్య కార్యకర్త నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి వరకు.. ప్రతి మలుపులోనూ పోరాట స్ఫూర్తిని చాటిన సీఎం రేవంత్ రెడ్డి

రాజకీయాల్లోకి రావడం ఒక ఎత్తయితే.. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. రాజకీయాల్లో నిలదొక్కుకోవడం ఒక సవాలైతే.. ఎన్నో ఆటుపోట్లను అధిగమించి రాష్ట్రానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదగడం అసాధారణమైన ప్రయాణం. అలాంటి ప్రయాణానికి నిలువెత్తు నిదర్శనం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

ఒక నాయకుడి రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలించేటప్పుడు ఆయన అధిరోహించిన పదవులనే కాదు.. ఆ పదవుల వెనుక ఉన్న పోరాటాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను, సాధించిన విజయాలను, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధాన్ని కూడా విశ్లేషించాలి. ఆ కోణంలో చూస్తే రేవంత్ రెడ్డి ప్రస్థానం నేటి







రాజకీయాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించదగినది.

గ్రామీణ నేపథ్యం నుంచి రాజకీయ యవనికపైకి..

నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లిలో వ్యవసాయ కుటుంబానికి చెందిన అనుముల నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు రేవంత్ రెడ్డి జన్మించారు. గీతా రెడ్డిని వివాహం చేసుకున్న ఆయనకు నైమిషా రెడ్డి అనే కుమార్తె ఉన్నారు. రేవంత్ రెడ్డి విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచారు. విద్యార్థి సంఘం రాజకీయాల నుంచి మొదలైన ఆయన ప్రస్థానం క్రమంగా ప్రజా ఉద్యమాలు, స్థానిక సంస్థలు, శాసనమండలి, శాసనసభ, పార్లమెంటు మీదుగా ముఖ్యమంత్రి పీఠం వరకు చేరింది. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా మిడ్జిల్ జెడ్పీటీసీగా విజయం సాధించడం ఆయన రాజకీయ జీవితంలో తొలి కీలక అడుగు. 2007లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం ఆయనలోని రాజకీయ నాయకత్వ సామర్థ్యానికి తొలి గుర్తింపు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి కొడంగల్ నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

ఓటమి ఎదురైనా ఆగని అడుగులు.. విమర్శలెదురైనా తగ్గని పట్టుదల!

రాజకీయాల్లో విజయాల కంటే ఎదురుదెబ్బలే నాయకుడి వ్యక్తిత్వాన్ని ఎక్కువగా పరీక్షిస్తాయి. 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవంత్ రెడ్డికి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో ఎదురైన ఓటమి ఒక పెద్ద రాజకీయ సవాలు. కానీ ఆ ఓటమి ఆయన రాజకీయ ప్రయాణానికి ముగింపు కాలేదు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని, మరింత పట్టుదలతో ప్రజల్లోకి వెళ్లారు. 2019లో మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించి తన రాజకీయ పునరాగమనాన్ని చాటుకున్నారు. ఇక్కడే ఒక నాయకుడిలోని అసలైన పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే నాయకత్వం వహించడం కాదు.. ప్రతికూల పరిస్థితుల్లోన ూ తన లక్ష్యాన్ని వదలకుండా ముందుకు సాగడమే నిజమైన నాయకత్వ లక్షణం.

పార్టీకి పునరుత్తేజం.. కార్యకర్తల్లో కొత్త విశ్వాసం!

2021లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి ముందున్నది సాధారణ బాధ్యత కాదు. క్షేత్రస్థాయిలో బలహీనపడిన పార్టీని తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లడం, నిరుత్సాహంలో ఉన్న కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపడం, నాయకులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం, అధికార పార్టీ విధానాలను ప్రశ్నించడం, నిరంతరం ప్రజల్లో ఉండటం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా రాజకీయంగా కొత్త ఊపునిచ్చారు. ఒక పార్టీకి నాయకత్వం వహించడం అంటే కేవలం ప్రసంగాలు చేయడం కాదు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించడం, నాయకులను సమన్వయం చేయడం, ప్రజల ఆకాంక్షలకు రాజకీయ స్వరం ఇవ్వడం. ఈ అంశాల్లో రేవంత్ రెడ్డి తనదైన శైలిని ప్రదర్శించారు.

2023 విజయం.. ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు, నాయకత్వానికి లభించిన గుర్తింపు!

తెలంగాణ రాజకీయ చరిత్రలో 2023 అసెంబ్లీ ఎన్నికలు ఒక కీలక మలుపు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకుతూ కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో విజయం సాధించింది. ఈ విజయానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి చేసిన ప్రచారం, వ్యూహరచన, నాయకత్వం కీలక పాత్ర పోషించాయి. కొడంగల్ నుంచి మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన, డిసెంబర్ 7, 2023న తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒకప్పుడు గ్రామస్థాయి రాజకీయాల్లో అడుగుపెట్టిన వ్యక్తి.. అదే రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం వెనుక రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం, అనేక సవాళ్లు, నిరంతర ప్రయత్నం ఉన్నాయి. ముఖ్యమంత్రి కావడం ఒక రాజకీయ మైలురాయి మాత్రమే. ఆ పదవిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం అంతకంటే పెద్ద బాధ్యత. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమలు ఇండ్లు లేని పేదవారికి ,ఇందిరమ్మా ఇండ్లు. రైతులకు కాలంలో రుణమాఫీ వారి సమస్యలు తీర్చుటకై రైతు కేంద్రాలు , యువతకు ఉపాధి, విద్య, వైద్యం, మహిళా ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి. ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యున్నతి పై ప్రణాళికలు . ఇవన్నీ ప్రభుత్వ పనితీరును నిర్ణయించే కీలక అంశాలు. రేవంత్ రెడ్డి నాయకత్వానికి నిజమైన కొలమానం ప్రజల జీవితాల్లో తీసుకొచ్చే సానుకూల మార్పులే. రాజకీయ విజయాన్ని పాలనా విజయంగా మలచడం, అభివృద్ధి ఫలాలను చివరి వ్యక్తి వరకు చేర్చడం, అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ముందున్న చారిత్రక బాధ్యత. రేవంత్ రెడ్డిలోని రాజకీయ చొరవ, పట్టుదల, పోరాట పటిమ, నిర్ణయాత్మక నాయకత్వం తెలంగాణ రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. అదే సమయంలో ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ఆయన భవిష్యత్ ప్రస్థానానికి మరింత బలాన్ని చేకూరుస్తాయి.

సీఎం జన్మదిన సందర్భంగా మనస్ఫూర్తిగా..

నా రాజకీయ ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో ముందుకు సాగుతున్న ఒక కార్యకర్తగా..జిల్లా అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రాజకీయ ప్రస్థానాన్ని గర్వంగా చూస్తున్నాను. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర అత్యున్నత పాలనా బాధ్యత వరకు సాగిన ఆయన ప్రయాణం ఎంతోమంది నాలాంటి యువ రాజకీయ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం. రాజకీయాల్లో కష్టపడితే, పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనే నమ్మకాన్ని ఈ ప్రస్థానం కలిగిస్తోంది. ఈ జన్మదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆయురారోగ్యాలతో, మరింత శక్తిసామర్థ్యాలతో తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని రేవంత్ రెడ్డి గారి నిర్ణయాలు భారతదేశ నికి దశ దిశ కావాలని ఆకాంక్షిస్తున్నాను.



జై కాంగ్రెస్.. జై తెలంగాణ..!

వ్యాస రచయిత...

మహ్మద్ అయూబ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
9908465789

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609